MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 334 | మంగళవారం 21 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-









# పోలీసుల గౌరవం పెంచుతాం

## సంక్షేమం భాద్యత తీసుకుంటాం

## శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యం

## రాజకీయ ముసుగులో చేసే నేరాలను కట్టడి చేయాలి

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 21):**

రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలపై విశ్వాసంతోనే గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్ కు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. వాటిని సంరక్షించటంలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషించాలని సూచించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పించారు. పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్ కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతో పాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నె తెచ్చేలా పని చేయాలని సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం "దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని - మిగతా 2లో



# భీమవరంలో పేకాట..

**%-% నివేదిక ఇవ్వాలని డీజీపీని కోరిన డీజీపీని నివేదిక కోరిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**%-% డిఎస్పీ శ్రీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో మాట్లాడిన పవన్ కళ్యాణ్**

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 21):**




ఆంధ్రప్రదేశ్ లో జూదం ఆడటం, జూద కేంద్రాలు నిర్వహించడం, ప్రోత్సహించడం నేరం. ఆన్లైన్ లేదా ఆఫ్ లైన్ లో వీటిని నిర్వహించినా, ఆడినా ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ %-% 1974 ప్రకారం శిక్షార్హులు అవుతారు అని చట్టం చెబుతోంది. రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా జూద కేంద్రాలు సాగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. పేకాట క్లబ్బుల నిర్వహణపై ఆ ఫిర్యాదుల్లో తెలిపారు. కొందరు పెద్దలు పేకాట కేంద్రాలను నిర్వహిస్తూ, నెలవారి మామూళ్లను అధికారులకు అందజేస్తున్నారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై నిజానిజాలు తెలుసుకునేందుకు, పోలీసు అధికారులకు దీనిపై ఉన్న సమాచారం తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దీనిపై ఆరా తీశారు. ఒకవేళ పోలీసు అధికారుల దష్టికి వచ్చిన వివరాలు, దానిపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో తెలియజేయాలని ఉప ముఖ్యమంత్రివర్యులు రాష్ట్ర డీజీపీకి స్పష్టం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డి.ఎస్.పి. జయసూర్య వ్యవహారాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి. భీమవరం డి.ఎస్.పి. పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయాయనీ, సివిల్ వివాదాలలో సదరు అధికారి జోక్యం చేసుకొంటున్నారనీ, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నారనే తరహా ఫిర్యాదులు ఉప ముఖ్యమంత్రివర్యుల దష్టికి వచ్చాయి. మంగళవారం మధ్యాహ్నం పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఈ అంశంపై ఉప ముఖమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఫోన్ లో మాట్లాడారు. తన దష్టికి వచ్చిన ఫిర్యాదులు ప్రస్తావించి డి.ఎస్.పి. వ్యవహార శైలిపై నివేదిక పంపించాలని స్పష్టం చేశారు. అసాంఘిక వ్యవహారాలకు డి.ఎస్.పి. స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలని, పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలన్నారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియచేయాలన్నారు. ప్రజలందరినీ సమదష్టితో చూసి శాంతిభద్రతలను పరిరక్షించాలని దిశానిర్దేశం చేశారు. భీమవరం డి.ఎస్.పి.పై వచ్చిన ఆరోపణలను రాష్ట్ర హోమ్ శాఖ మంత్రికీ, రాష్ట్ర డీజీపీకి తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

# లక్ష్మీ నాయుడి కుటుంబానికి పరిహారం

## నగదుతో పాటు పొలం ఇవ్వాలని నిర్ణయం

## బాధితుడి పిల్లల చదువుకూ దన్ను

## శాంతి భద్రతల సమీక్షలో ప్రకటించిన సీఎం చంద్రబాబు



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 21):**

నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన లక్ష్మీ నాయుడు హత్యను సీఎం చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. సీఎం చంద్రబాబుతో మంత్రులు అనిత, నారాయణ, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఈ ఘటన అమానుషం, అమానవీయం అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు. లక్ష్మీనాయుడు హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలి. ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేసి ఈ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు. చనిపోయిన లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం. భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారం. ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్సిడ్ డిపాటిజ్ చేయాలని సీఎం ఆదేశం. లక్ష్మీ నాయుడు పిల్లలను చదివించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్న సీఎం చంద్రబాబు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని చెప్పిన సీఎం. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందన్న సీఎం. భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించిన సీఎం. లక్ష్మీ నాయుడు హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగింత కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పీపీని నియమించాలని ఆదేశాలు ఇచ్చిన సీఎం చంద్రబాబు.



# రేపు, మర్నాడు భారీ వర్షాల్లు

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 21):**

నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకతమైన అల్పపీడనం అదే ప్రాంతంలో తీవ్ర అల్పపీడనంగా బలపడిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది పశ్చిమ%-%వాయువ్య దిశగా కదులుతూ రేపు మధ్యాహ్నానికి ఉత్తర తమిళనాడు మరియు దక్షిణకోస్తాంధ్ర తీరాలకు ఆనుకుని ఉన్న నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా రూపాంతరం చెందుతుందన్నారు. ఆ తదుపరి 24 గంటల్లో మరింత బలపడేందుకు అవకాశం ఉందని వెల్లడించారు. శనివారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. దీని ప్రభావంతో రానున్న ఐదు రోజులు రాష్ట్రంలో విస్తతంగా పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. బుధవారం, గురువారం కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో అతిభారీ వర్షాలు, శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 35%-%55 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ప్రభావం చూపే జిల్లాల యంత్రాంగాన్ని అలెర్ట్ చేశామని ప్రఖర్ జైన్ తెలిపారు.

# పోలీసుల గౌరవం పెంచుతాం..






-మొదటిపేజీ తరువాయి

ప్రార్థిస్తున్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటంలో సీఆర్పీఎఫ్ కు చెందిన 10 మంది జవాన్లు అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న, పోలీస్ అమర వీరుల దినాన్ని నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను, బలి దానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతున్నాం. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పోలీసులు అంటే నాకెప్పుడూ గౌరవం. పోలీసులు చేసేది ఉద్యోగం కాదు..నిస్వార్థ సేవ." అని అన్నారు. సమాజంలో అశాంతి సృష్టించి...లబ్ది పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు . వీళ్లు అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతిని సృష్టించడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్ట్ గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సీసీ కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జీడీ నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సీసీ టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది." అని సీఎం స్పష్టం చేశారు. మంగళగిరిలోని 6 ఏపీఎస్పీ బెటాలియన్ లో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థూపం వద్ద పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అమరులు వారు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హెూంమంత్రి వంగలపూడి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## 15 మంది పోలీసు కుటుంబాలకు
# కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు







**- జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేక చొరవతో వారం రోజుల్లోనే సిద్ధం చేసి ఈరోజు డిపిఓ ఆవరణలో జరిగిన పోలీసు అమర వీరుల సంస్మరణ దినం వేడుకలో 15 మందికి కారుణ్య నియామకపు ఉత్తర్వులను అందజేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్**

**- కుటుంబ పెద్ద దిక్కులను కోల్పోయి బాధల్లో ఉన్న మాకు ఉద్యోగాలిచ్చి ఊరట నివ్వడం ఆనందంగా ఉందని... ప్రత్యేక చొరవ చూపిన అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన పోలీసు కుటుంబాలు**

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 21** :అనంతపురం జిల్లాలో జిల్లా ఎస్పీ పి జగదీష్ ప్రత్యేక చొరవతో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకి వెంటనే న్యాయం చేసి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచారు ఇటీవల మరణించిన కుటుంబాలకు ఈరోజు 15 మంది అమరులైన కుటుంబ సభ్యులకుకారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించడంతో ఆమరులైన కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

**కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు పొందిన పోలీసు కుటుంబ సభ్యుల వివరాలు :**

శ్రీ గాండ్ల పవన్ కుమార్ తండ్రి జి చలమయ్య, ASI 2103 శ్రీమతి బి సుజాత, భర్త బి సురేష్, PC 2557 మరి కొంతమందికి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా కలెక్టర్ , డి.ఐ.జి, ఎస్పీలకు ప్రత్యేక కృతజ్ఞతలు -- జి.పో.అ.సంఘం

ఒకే రోజు 15 మంది పోలీసు కుటుంబాలకు కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు ఇవ్వడం జిల్లా పోలీసు చరిత్రలో నిలిచిపోతుందని... ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్ మరియు ప్రత్యేక చొరవ చూపిన అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి , జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం డిఐజి, ఎస్పీలు పలు కార్యక్రమాలు అమలు చేస్తుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు

- పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది... అధైర్యపడకండిపోలీసు అమర వీరుల కుటుంబాలకు చెక్కులు అందజేతకుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడకండి... మీకు అండగా పోలీసుశాఖ ఉంటుందని అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి జిల్లా కలెక్టర్ ఆనంద్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లాలోని పోలీసు అమర వీరుల కుటుంబాలకు భరోసానిచ్చారు. పోలీసు అమర వీరుల కుటుంబాలలో ఏవైనా సమస్యలున్నా .... ప్రభుత్వ ప్రయోజనాలు అందకపోయినా తమ దృష్టికి తీసుకురావాలని డిఐజి, కలెక్టర్ , ఎస్పీలు తెలియజేశారు. అనంతరం... అసాంఘిక శక్తుల చేతుల్లో చనిపోయిన నలుగురు పోలీసు కుటుంబాలకు మరియు గత ఏడాదిగా వివిధ కారణాలతో చనిపోయిన ఏడుగురు పోలీసులు మరియు ఆరుగురు హెూంగార్డుల కుటుంబాలకు కలిపి మొత్తం రూ. 1.40 లక్షలను చెక్కుల రూపంలో ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు.

# ఎన్డీఏ గెలిస్తే.. బిహార్ సీఎం ఎవరు?



బిహార్ శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతోంది. మొదటి దశ పోలింగ్‌కు సరిగ్గా 15 రోజుల సమయం మాత్రమే ఉంది. ప్రధాన కూటములు ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ గెలుపు వ్యూహాల్లో మునిగితేలుతున్నాయి. ఒకవేళ ఎన్డీఏ గెలిస్తే ముఖ్యమంత్రి పీఠం ఎవరు అధిష్టిస్తారనే అనుమానం తాజాగా మొదలయింది. బిహార్‌కు అత్యధిక కాలం సీఎంగా సేవలు అందించిన 74 ఏళ్ల నితీశ్ కుమార్‌కు మరో చాన్స్ ఉంటుందా, లేదా అనే చర్చ నడుస్తోంది. నితీశ్ మద్దతుదారులు మాత్రం ఆయనే మళ్లీ సీఎం అంటూ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. తాజా ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిస్తే, ఎవరు సీఎం అవుతారనే దానిపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో నితీశ్ భవితవ్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక టీవీ షోలో అమిత్ షా మాట్లాడుతూ.. "నితీష్ మా ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహిస్తారు. ఎన్డీఏ కూటమిలోని భాగస్వామ్య పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు ముందుగా తమ తమ పార్టీ నాయకులను ఎన్నుకుంటారు. తర్వాత వారు కలిసి కూర్చుని తదుపరి ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించాలో నిర్ణయిస్తారు" అని అన్నారు.

**నితీశ్‌కు బీజేపీ ధోకా**

అమిత్ షా వ్యాఖ్యలను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకున్నాయి. నితీశ్ కుమార్‌కు బీజేపీ ధోకా ఇవ్వడం ఖాయమన్నట్టుగా ప్రచారం మొదలు పెట్టాయి. నితీశ్ మరోసారి సీఎం కాలేరని అమిత్ షా స్పష్టంగా చెప్పారని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ లో ఓ వీడియో పోస్ట్ చేసింది. కాంగ్రెస్ మాటలను నమ్మవద్దని ఎక్స్‌లో బీజేపీ వీడియో షేర్ చేసింది. అమిత్ షా మాటలను కాంగ్రెస్ పార్టీ వక్రీకరించిందని, స్వప్రయోజనాల కోసం బిహార్ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని కమలనాథులు కౌంటర్ ఇచ్చారు.

**షాకు చిరాగ్ మద్దతు!**

అమిత్ షాకు మద్దతుగా బీజేపీ కీలక మిత్రుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడడం ఆశ్చర్యం కలిగిస్తోంది. "ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిని ఎన్నుకునే సాధారణ ప్రక్రియ గురించి అమిత్ షా ప్రస్తావిం చారు. ఐదు పార్టీలతో కూడిన మా కూటమిలో గెలిచిన ఎమ్మెల్యేలు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ఈ ప్రక్రియను గౌరవించాలి" అని అన్నారు. కాగా, సీట్ల పంపిణీ వ్యవహారంలో చిరాగ్ గట్టిగా పట్టుబట్టి లోక్ జన్ శక్తి పార్టీకి 29 సీట్లు సాధించుకున్న సంగతి తెలిసిందే.

**ముందే ప్రకటించాలి**

హిందుస్తానీ అవామ్ మోర్చా వ్యవస్థాపక అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ మాత్రం భిన్నంగా మాట్లాడారు. కూటమిలో క్లారిటీ, యునిటీ కోసం ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నికలకు ముందే ప్రకటించాలన్నారు. ఎన్డీఏ ముఖ్యమంత్రి నితీశ్ కుమారే అంటూ రాష్ట్రీయ లోక్‌మంచ్ ?? జాతీయ అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహ ప్రకటించారు. నితీశ్ నాయకత్వంలో ఎన్నికల్లో గెలుస్తామని, మళ్లీ అధికారంలోకి వస్తామని మీడియాతో అన్నారు.

**పీకే జోస్యం ఫలిస్తుందా?**

నితీశ్ కుమార్‌కు ఈసారి అధికార యోగం లేదని జన్ సురాజ్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చెబుతూ వస్తున్నారు. జేడీయూకి పరాభవం తప్పదని, 25 సీట్లు కూడా రావని ఆయన అంటున్నారు. శారీరకంగా అలసిపోయి, మానసికంగా బలహీనపడిన నితీశ్ కుమార్ రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించలేరని పేర్కొన్నారు. జేడీయూ సంప్రదాయ ఓట్లకు జన్ సురాజ్ పార్టీ గండి కొడుతుందని ప్రశాంత్ కిశోర్ అంచనా వేస్తున్నారు.

**నల్లేరు మీద నడక కాదు**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీఏ ఫేస్‌గా నితీశ్ కుమార్ ప్రస్తుతం ఉన్నప్పటికీ తర్వాత పరిస్థితుల గురించి అమిత్ షా సూచనప్రాయంగా వెల్లడించడంతో చర్చ మొదలైంది. ఒకవేళ ఎన్డీఏ కూటమి మెజారిటీ స్థానాలు సాధించి, జేడీయూకు తక్కువ సీట్లు వస్తే నితీశ్‌కు సీఎం పదవి కట్టబెడతారా, లేదా అనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నవంబర్ 14న వెలువడే ఎన్నికల ఫలితాలపై నితీశ్ భవితవ్యం ఆధారపడి ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## విజయవాడలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్అండర్ - 19 కుస్తీ పోటీలు ప్రారంభం

**ఉమ్మడి 13 జిల్లాల నుంచి 350 మంది క్రీడాకారులు**




**అంకుశం న్యూస్ విజయవాడ అక్టోబర్ 21:** విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పాఠశాలల క్రీడా సమాఖ్య (ఏపీఎస్‌జీఎఫ్) అండర్ - 19 అంతర్ జిల్లాల కుస్తీ పోటీలు స్థానిక అశోక ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జీ భూషణం, నున్న జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సూరపనేని రవి ప్రసాద్, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ జీ కుమార్, టోర్నమెంట్ పరిశీలకుడు సీహెచ్ రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు ఉమ్మడి 13 జిల్లాల నుంచి 350 మంది క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు హాజరయ్యారు. అండర్ - 19 బాలుర, బాలికల ఫ్రీ స్టైల్, బాలుర గ్రీకో రోమన్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడు భూషణం మాట్లాడుతూ, పాఠశాల విద్యలో క్రీడలు ఒక భాగమని, ప్రతి ఒక్కరూ ఏదోక క్రీడాంశంలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. ఆటలు ఆడటం వల్ల శారీరక ధృఢత్వంతోపాటు విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉంటారని, ఫలితంగా అటు చదువులోనూ, ఇటు ఆటల్లోనూ చక్కగా రాణించే అవకాశం ఉందన్నారు. నున్న హైస్కూల్ ఆధ్వర్యంలో మూడేళ్లగా అత్యుత్తమ సౌకర్యాలతో జాతీయస్థాయి ప్రమాణాలతో ఇండోర్‌లో పోటీలు నిర్వహించడం ముదావహమన్నారు. ఇది ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ, జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో పోటీలు నిర్వహించడంపై నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ కమిటీ ఇన్‌చార్జి పీ ఆనంద్, శాప్ కోచ్‌లు కె మనోహర్, ఎస్ కనకదుర్గ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి టీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ డి ఓ కార్యాలయం లో విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సమావేశం



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 21:** స్థానిక ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయము, ధర్మవరం నందు 21-10-2025 ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. మహేష్ అధ్యక్షతన SC/ST సబ్ డివిజనల్ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగినది . ఈ సమావేశం లొ రెవెన్యూ డివిజన్ పరిధిలో అమలవుతున్న వివిధ SC మరియు ST సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలును సమీక్షించారు. సమావేశంలో ఆర్‌డిఓ గారు SC/ST సబ్-ప్లాన్, అ ట్రాసిటి నివారణ చట్టం, విద్యా మరియు ఉపాధి సంబంధిత సంక్షేమ పథకాలు, అలాగే SC/ST గ్రామాలలో జరుగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.

ప్రజా ప్రతినిధులు మరియు నామినేటెడ్ SC/ST సభ్యులు సమావేశంలో పాల్గొని, సంక్షేమం, మౌలిక వసతులు మరియు సామాజిక అభివృద్ధి సంబంధిత వివిధ అంశాలను ప్రస్తావించారు. ఆర్‌డిఓ గారు అన్ని న్యాయమైన సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మల్లోజలకు వార్నింగ్

**న్యూఢిల్లీ :** ఇటీవల జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టు నేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలకు మావోయిస్టు పార్టీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. వారిని క్షమించేది లేదని, కఠినంగా శిక్షించి తీరుతామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో, ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 24న దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిస్తూ మరో ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరిట ఓ లేఖ విడుదలైంది. పార్టీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేణుగోపాల్, ఆశన్నలు తీవ్రమైన నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని ఆ లేఖలో ఆరోపించారు. "విప్లవోద్యమానికి ద్రోహం చేసిన మల్లోజుల, ఆశన్నలకు అమరుల సాక్షిగా శిక్ష తప్పదని శపథం చేస్తున్నాం. వారి చర్యలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది" అని లేఖలో పేర్కొన్నారు. ఈ కుట్ర 'ఆపరేషన్ కగార్'తో మొదలైందని వారు ఆరోపించారు. మరోవైపు, మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో మరో లేఖ విడుదలైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 'ఆపరేషన్ కగార్' పేరుతో యుద్ధం చేస్తున్నాయని, మావోయిస్టులను హత్య చేస్తున్నా యని ఆ లేఖలో విమర్శించారు. ప్రభుత్వ చర్యలకు నిరసనగా ఈ నెల 23 వరకు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని, 24వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయా లని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## వారంలోగా ఆ పని పూర్తిచేయండి.. అధికారులకు కర్ణాటక సీఎం ఆదేశాలు

బెంగళూరులో రోడ్ల దుస్థితి గురించి, ట్రాఫిక్ సమస్యల గురించి కొంతకాలంగా కర్ణాటక సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయోకాన్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు ఈ సమస్యలను లేవనెత్తారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల లోగా బెంగళూరు రోడ్లపై ఉన్న అన్ని గుంతలను పూడ్చేయాలని సీఎం ఆదేశించారు. నగరంలోని ఐదు కార్పొరేషన్ల పరిధిలోని గుంతల మరమ్మతులకు అక్టోబర్ 31 వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో వైట్ టాపింగ్ సహా రోడ్ల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు రోడ్ల సమస్యలపై గ్రేటర్ బెంగళూరు అథారిటీ చీఫ్ కమిషనర్ మహేశ్వర్ రావు, ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ తుషార్ గిరినాథ్ సహా తదితర అధికారులతో చర్చించినట్లు సీఎం తెలిపారు. అయితే ఈ ఏడాది ఎక్కువ వర్షాలు పడడంవల్ల రోడ్లపై పడిన గుంతలను పూడ్చడం ఆలస్యమయ్యిందని పేర్కొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులు కొనసాగుతున్నాయని, వైట్ టాపింగ్ చేయడంవల్ల రోడ్లు 25 నుంచి 30 ఏళ్లపాటు మన్నికగా ఉంటున్నాయని తెలిపారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మ కేసు.. కన్సల్టెంట్‌గా అడ్వొకేట్ ఉమేష్ సాల్వి

**న్యూఢిల్లీ:** జస్టిస్ యశ్వంత్ వర్మ నోట్ల కట్టల వివాదంలో భాగంగా ఆ కేసును విచారించే జడ్జిల కమిటీకి సహాయం చేయడానికి న్యాయవాది కరణ్ ఉమేష్ సాల్వి కన్సల్టెంట్‌గా నియమితుల య్యారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.. ఉమేష్ సాల్విని కన్సల్టెంట్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జస్టిస్ వర్మపై అభిశంసన ప్రక్రియలను ప్రారంభించడానికి లోక్‌సభలో మద్దతు ఇచ్చిన తీర్మానం తర్వాత ఈ కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా తాజాగా సదర కమిటీకి న్యాయ

# చంద్రన్న పాలనపై ప్రజల్లో అసంతృప్తి

- ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ చేయాలి
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- పామిడిలో 'కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం'
- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైవీఆర్ ఆధ్వర్యంలో 'రచ్చబండ'






**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 21 :** సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని'సాధారణ ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్లు ఉంది. కానీ అప్పుడే చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుంటోంది. అందుకే ఏ సమావేశం నిర్వహించినా వైకుంఠపాళి ఆడొద్దంటూ ప్రజలను వేడుకుంటున్నారు. ఏడాదిన్నరలోనే కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది" అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సీపీ పోరాటం చేస్తోందని, వైఎస్ జగన్ ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి చంద్రబాబుకు గుబులు పట్టుకుంటోందన్నారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పామిడిలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం చేపట్టారు. ఇందులో భాగంగా కళ్యాణకట్టలో రచ్చబండ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంతో ఎంతో మంది ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యారని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్యానికి పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేశామని, ఇంగ్లిష్ మీడియం తీసుకొచ్చామన్నారు. పేద పిల్లల చదువులకు అండగా ఉండడం కోసం 'అమ్మ ఒడి' పథకాన్ని అమలు చేశామన్నారు. రెండేళ్లు కోవిడ్ వెంటాడినా ఎక్కడా సంక్షేమ పథకాలు నిలిచిపోలేదని తెలిపారు. కరోనా సమయంలో ప్రైవేట్ ఆస్పత్రులు కూడా మూసేసిన పరిస్థితులు ఉండేవని, అలాంటి తరుణంలో ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేశామన్నారు. 2019 నాటికి రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మాత్రమే ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు మెరుగైన వైద్యం, పేదలకు వైద్య విద్య చేరువచేయడం కోసం రూ.8 వేల కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. 2023- 2024 నాటికే ఐదు మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమయ్యాయన్నారు. అసలు కళాశాలలే నిర్మించలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేశారని, కానీ ఇటీవల ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కౌన్సిల్) ఈ కళాశాలల్లో పీజీ సీట్లు మంజూరు చేసిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ హయాంలోనే పాడేరు, పులివెందుల కళాశాలలను కూడా పూర్తి చేసినట్లు చెప్పారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తుండడం దారుణమన్నారు. చంద్రబాబు డబ్బు సంపాదన కోసమే కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నారని విమర్శించారు.

**టీడీపీ మద్దతుదారుల్లోనూ వ్యతిరేకత**

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై తెలుగుదేశం పార్టీ మద్దతుదారుల్లోనూ వ్యతిరేకత ఉందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గత ఎన్నికల సమయంలో కూటమికి మద్దతు తెలిపిన వాళ్లు ఇప్పుడు చంద్రబాబు నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు కోటి సంతకాల సేకరణను ఉద్యమంలా చేపట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. నవంబర్ 20వ తేదీలోగా సంతకాల సేకరణ పూర్తి చేయాలని తెలిపారు. ప్రజాభిప్రాయం ముందు ఎవరైనా తలవంచాల్సిందేనని, ఈ ప్రభుత్వం మెడలు వంచి చంద్రబాబు తన నిర్ణయం మార్చుకునే వరకు ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టే ర్యాలీలను విజయవంత చేయాలన్నారు. అంతకుముందుకు కోటి సంతకాల సేకరణ, పార్టీ సంస్థాగత నిర్మాణంపై పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి దిశానిర్దేశం చేశారు.

# ప్రజల భద్రతే పోలీస్ శాఖకు ముఖ్యం









- పోలీసు అమరు వీరుల ఆశయాలను స్ఫూర్తిగా పునరంకితమవుదాం
- అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి , జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంయుక్త పిలుపు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ . ప్రజలకు సేవ చేయడంలో పోలీసు, రెవెన్యూశాఖలు కీలకం
- జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం
- స్మృతి పరేడ్ నిర్వహణ, పోలీసు అమర వీరులకు నివాళులు అర్పించిన ప్రముఖులు


**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం, అక్టోబర్ 21 :** సమాజ భద్రత, రక్షణల కోసం అసువులు బాసిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం అవుదామని అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ డి.ఐ.జి డాక్టర్ షిమోసి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ పి.జగదీష్ లు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు.

**అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి మాట్లాడుతూ:**

విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తూ ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నాము. దేశ అంతర్గత భద్రతలో పోలీసులు పాత్ర కీలకమైనది. బాధ్యతాయుతమైనది. శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ ప్రశాంతత కోసం 24/7 శ్రమిస్తున్నారు. న్యాయశాఖ, ఇతర ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పోలీసులు పని చేస్తున్నారు. నేరాల నియంత్రణ, ముద్దాయిలకు శిక్షలు పడేలా కృషి చేస్తున్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాలకు కారుణ్య నియమాకాలు అందజేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీల కృషి అభినందనీయం...ప్రజలకు, సమాజానికి సేవ చేయడానికి యూనిఫాం సర్వీస్ ఎంతగానో ఉపయోగపడుతోంది. కానిస్టేబుల్ నుండీ ఐ.పి.ఎస్ అధికారుల వరకు ఉద్యోగంలో చేరే ముందు అందరూ ఒకే తరహా ప్రతిజ్ఞ చేస్తారు. ఆ ప్రతిజ్ఞ సారాంశానికి అనుగుణంగా విధుల్లో నిరంతరం ప్రజలు, సమాజం కోస పని చేద్దామని డి.ఐ.జి పిలుపునిచ్చారు.

లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ1959 సంవత్సరం అక్టోబర్ నెల 21 వ తేదీన లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఆ సందర్భంగా మన వీర జవానులు 10 మంది మరణించారు. అప్పటి నుండి అమరులైన వారి జ్ఞాపకార్థం పోలీసు అమరవీరుల వారోత్సవాలు మరియు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోన్న విషయం మీకు వివరించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. జిల్లాలో కూడా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నాము.





ఈ వారోత్సవాలను ఈ ఏడాది అక్టోబర్ 21 ప్రారంభించి అక్టోబర్ 31 వరకు జరుపుకుంటాము. భావిభావి భారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించడం, విధి నిర్వహణలో పోలీసు వినియోగించే ఆయుధాలు, ఇతర సామగ్రి గురించి వారికి వివరించి ఆసక్తి పెంపొందిపచేస్తున్నాం. పోలీసు నిబద్దత, కార్యదీక్షత పట్ల చైతన్యం చేస్తున్నాం. పోలీసు అమరవీరుల స్ఫూర్తితో పోలీసు అమరవీరుల కుటుంబాల సంక్షేమాన్ని సమీక్షించి వారి శ్రేయస్సు గురించి కృషి చేస్తున్నాము. ఈ వారోత్సవాలలో భాగంగా...ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలను జిల్లా అంతటా చేపట్టడం జరుగుతుంది. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు దళాల పాత్ర చాలా కీలకమైనది. శాంతి భద్రతలు పరిరక్షించడం తో పాటు తీవ్రవాదం, ఉగ్రవాదం, మత ఛందస్సవాదులు, అసాంఘిక శక్తుల నుండి సామాన్య ప్రజలకు రక్షణ కల్పించేందుకు పోలీసులు ప్రాణాలను త్యాగం చేస్తూనే ఉన్నారు. ప్రతి పోలీసు మన దేశానికి వెన్నెముక లాంటి వాడు. దేశ అంతర్గత శత్రువు, బహిరంగ శత్రువులు నుండి సామాన్య మానవులను కాపాడటంలో త్యాగాలకు సైతం సిద్ధం అవుతున్నారు. ప్రతి మనిషి తను పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ప్రతి కదలికలో అతనిని కాపాడుటకు పోలీసులు చేయు కృషి, త్యాగం స్పష్టంగా కనబడుతుంది. చిన్న చిన్న సమస్యల నుండి ప్రకృతి వైపరీత్యాల వరకు పోలీసు సేవలు తప్పనిసరి అవుతోంది. ఇప్పుడు ఎక్కడ చూసినా... అనగా బహిరంగ సభ కానీ, పరీక్షలు కానీ, ఎన్నికలు కానీ, ఏ ఇతర ర్యాలీలు తదితర సందర్భాలలో పోలీసుల సహకారం లేకుండా సాఫీగా నిర్వహించడం అసాధ్యంగా మారుతుంది.

ఏ దేశమైనా, రాష్ట్రమైన ప్రశాంతంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. అభివృద్ధి జరగాలంటే సమాజం ప్రశాంతంగా ఉండాలి. సమాజం ప్రశాంతంగా ఉండాలంటే పోలీసు సేవలు తప్పనిసరి ఉండాలి. అందుకే పోలీసులు కూడా సమాజంలో భాగమని అందరూ భావించాలి. అంతేకాకుండా ప్రజలు కూడా పోలీసులకు సహకారాలు అందించాలి. చట్టవ్యతిరేక, అసాంఘిక, అరాచక శక్తులు నుండి మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే తపనిసరిగా పోలీసులకు సహకరించాలి.

దీంతో పాటు రక్తదానం, తదితర సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నాము. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ...జిల్లా పోలీసుశాఖలోని కారుణ్య నియమకాలు దాదాపుగా పూర్తీ చేశాం. రెవెన్యూ పోలీస్ శాఖ ప్రజలకు అత్యంత ముఖ్యమైన శాఖలని నిత్యం ప్రజలకు సేవ చేస్తూనే శాఖలు అని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు

అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మరియు ప్రముఖులు, పోలీసు అధికారులు, విధి నార్వహణలో అసువులు బాసిన పోలీసు కుటుంబాలు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. లిలి అమర పోలీసులకు పేరు పేరునా నివాళులు...

దేశ రక్షణ, భద్రత కోసం విధి నిర్వహణలో అశు వులుబాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమైన దేశవ్యాప్తంగా 2024-2025 సంవత్సరంలో అసాంఘిక శక్తులతో పోరాడి 191 మంది పోలీసులు వారి ప్రాణాలను బలిదానం ఇచ్చారు. అందులో మన రాష్ట్రం లో ఐదుగురు ఉన్నారు. జిల్లాలో కూడా అనారోగ్యం, రోడ్డు ప్రమాదం, తదితర కారణాలతో 10 మంది పోలీసులు, హెూంగార్డులు చనిపోయారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పించారు. వీరి త్యాగాలు మరువలేనివి, కుటుంబ సభ్యులు దైర్యంగా ముందుకు సాగాలని కోరారు. రాబోవు రోజులో కూడా అమరవీరులను ఇలానే స్మరిస్తూ ముందుకు సాగుదామని డిఐజి, ఎస్పీలు పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశు లు, రవిబాబు,శ్రీనివాస్, ఎస్ మహబూబ్ బాషా, నీలకంఠేశ్వరరెడ్డి (ఏ.ఆర్), జడ్పీ ఛేర్మన్ బోయ గిరిజమ్మ, సి.ఐ లు ధరణీకిశోర్ , క్రాంతికుమార్, దేవానంద్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, శాంతిలాల్ , వెంకటేష్ నాయక్, జయపాల్ రెడ్డి, వలీబాషా, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, సాయి ప్రసాద్ , శ్రీనివాసులు, ఖాదర్ భీ, ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, రాముడు, డిపిఓ ఏ.ఓ రవిరాంనాయక్, బి.సూపరింటెండెంట్ ప్రసాద్, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం నాయకులు, మరియు అమర పోలీసు కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 21:** ధర్మవరం పట్టణం మహాలక్ష్మి జూవెలర్స్ అధినేత వజ్జల వెంకటేష్ శ్రీ మతి అనూష దంపతుల సహకారం తో ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో మంగళవారం అమావాస్య సందర్భంగా అన్నదానం చేశారు.ఈ కార్యక్రమం లో ఇంకా చిన్నారి శ్రీ నిఖ వజ్జల వేణుగోపాల్, ప్రమీల తదితరులు వజ్జల కుటుంబ సభ్యుల సహకారం తో ఈ అన్నదానం చేశామని నిర్వాహకులు తెలిపారు.



## "పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 21:** రాజమహేంద్రవరం తూర్పుగోదావరి జిల్లా పోలీస్ గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన అమరవీర పోలీసు సిబ్బందికి నివాళులర్పించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ,జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి IAS ,తూర్పుగోదావరి జిల్లా ఎస్పి నరసింహ కిషోర్ IAS ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ ఉన్నతాధికారులు, తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి..

-బోరున విలపించిన భార్య, కుమార్తెలు, కుమారుడు



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 21:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. రాప్తాడు సీఐ శ్రీహర్ష తెలిపిన వివరాలు... అనంతపురం నగరంలోని ఆజాద్ నగర్ కు చెందిన షేక్ ఫక్రుద్దీన్ (55), మరో వ్యక్తి జాఫర్ ఇద్దరు కలిసి కుటుంబ పోషణ నిమిత్తం వెల్డింగ్ పని చేస్తుండేవారు. యథావిధిగా మంగళవారం రాప్తాడు ఆటోనగర్ లో సాయిగంగా ఆటో స్పేర్ పార్ట్స్ యాజమాని గంగాధర్ కు చెందిన రేకులషెడ్డు నిర్మాణం కోసం వెల్డింగ్ పనిచేసేందుకు వచ్చారు. షేక్ ఫక్రుద్దీన్ మధ్యాహ్నం సమయంలో షెడ్డు వేయడానికి పైపులకు, షీట్లకు డ్రిల్లింగ్ మిషన్ తో రంధ్రాలు వేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. తోటి సహచరుడు మృతుని భార్య షేక్ ఫాహిమాకు సమాచారం ఇచ్చాడు. ఆమె హుటాహుటిన కుమార్తెలు పరవేష్, షాను, కుమారుడు ఫర్దీన్ తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. మృతుని భార్య ఫాహిమా ఫిర్యాదు మేరకు మేరకు సంఘటనపై విచారణ చేస్తున్నామని సీఐ తెలిపారు.

## సోలార్ ప్రాజెక్టు కోసం భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయండి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 21 :** అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో- సోలార్ ప్రాజెక్టు కోసం భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంబదూరు మండలంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కోసం 5,276.81 ఎకరాల భూమిని గుర్తించగా, ఇందులో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 4,292.28 ఎకరాల గుర్తింపు పూర్తి కాగా, పెండింగ్ ఉన్న 984.53 ఎకరాల భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతగా తీసుకుని భూసమస్యల పరిష్కరించాలని, పూర్తి అయిన భూములకు సంబంధించి లీజు అగ్రిమెంట్ కూడా చేపట్టాలన్నారు. వీలైనంత వరకు రైతులను ఒప్పించి భూ సేకరణ చేయాలని, సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. నెలాఖరు నాటికి మళ్లీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అప్పటిలోగా భూముల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, సర్వే ఏడి రూప్లనాయక్, ఏపి ఎన్.జి.ఈ.ఎల్ (ఎన్.టి.పి.సి) డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, కంబదూరు తహసీల్దార్ బాలకిషన్, ఎన్.టి.పి.సి అధికారులు శివకుమార్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.లిఅనంతరం గుత్తి మండలంలో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టుపై గుంతకల్లు ఆర్డీఓ, గుత్తి తహసీల్దార్, తదితరులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుత్తి మండలంలో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టు భూముల గుర్తింపు సర్వే చేపట్టాలన్నారు. గుత్తి మండలంలోని బేతేపల్లి, ఊటకల్లు, ఊబిచర్ల, కరడికొండ, ధర్మపురం గ్రామాల పరిధిలో 2535.66 ఎకరాల భూమి గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, గుత్తి తహసీల్దార్ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేద్దాం

- ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో నూతన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వారాజ్ వెల్లడి.



**అంకుశం న్యూస్ పుట్టపర్తి అక్టోబర్ 21:** శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మంత్రి మౌర్య భరద్వరాజ్ ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సత్యసాయి పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ లో ఉన్న జేసి కార్యాలయానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి స్థానిక కోటమి పార్టీల నాయకులతో కలిసి వెళ్ళి నూతన జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వారాజ్ ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధికి అందరం కలిసి కట్టుగా పనిచేద్దామని ,అందుకు మీ సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వారాజ్ ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నీ కోరారు. నూతనంగా ఏర్పడిన సత్యసాయి పుట్టపర్తి జిల్లా అభివృద్ధికి మరియు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా మీ పాత్ర ఎంతో అవసరమని అందుకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే పల్లె సింధూర మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నూతన జాయింట్ కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాజీ మంత్రి వెంట స్థానిక పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమంలా 'కోటి సంతకాల సేకరణ'

**- చురుకైన కార్యకర్తలకు యువజన విభాగం కమిటీల్లో చోటు**

**- వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్ర**







**అంకుశం న్యూస్కళ్యాణదుర్గం, అక్టోబర్ 21 :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణను ఉద్యమంలా చేపట్టాలని వైఎస్ఆర్సీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం కళ్యాణదుర్గంలో యువజన విభాగంతో పాటు పలువురు స్థానిక నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ, పార్టీ యువజన విభాగం కమిటీలపై దిశానిర్దేశం చేశారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి హయాంలో తీసుకొచ్చిన మెడికల్ కళాశాలలను ప్రైవేట్పరం చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేసి, పేద విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేసేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణకు మంచి స్పందన వస్తోందని తెలిపారు. అందరూ కలిసికట్టుగా పోరాటం చేసి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. అక్టోబర్ 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో జరిగే ర్యాలీల్లో యువజన విభాగం కీలక పాత్ర పోషించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం మోసాలపై ప్రజలకు చైతన్య చేయాలని తెలిపారు. అదేవిధంగా వైసీపీ బలోపేతం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. అనుబంధ విభాగాల్లో యువజన విభాగం కీలకంగా ఉండాలని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న కమిటీల్లో చురుకైన కార్యకర్తలను గుర్తించి యువజన విభాగంలో నియమించాలని సూచించారు. సమావేశంలో కౌన్సిలర్ లక్ష్మన్న, కళ్యాణదుర్గం టౌన్ ప్రెసిడెంట్ సుధీర్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం ...సమాజం కోసం పోలీసుల త్యాగాలుమరవలేనివి..







**- ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు వ్యవస్థ కీలకమైనది..**

**- జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**

**- అమరులైన పోలీసుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించుకొని విధుల్లో పునరంకితమవుదాం..**

**- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

**- జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణం లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం**

**- స్మృతి పరేడ్ నిర్వహణ, పోలీసు అమర వీరులకు నివాళులు అర్పించిన ప్రముఖులు...**

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి అక్టోబర్ 21:** దేశం సమాజం కోసం పోలీసుల త్యాగాలు మరువలేనివని, ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీస్ వ్యవస్థ ఎంతో కీలకమైందని, పోలీసుల త్యాగాలను గుర్తించుకొని విధుల్లో పునరంకితం అవుదామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ , జిల్లా ఎస్పీ ఎస్ . సతీష్ కుమార్ సంయుక్తంగా పిలుపునిచ్చారు.

దేశ రక్షణ ,సమాజ భద్రత రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్, గారు, ఎస్పీ గారు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల స్మృతి పరేడ్ నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ కలెక్టర్, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు.

శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూసమాజ అభివృద్ధిలో శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులలో విరోచితంగా పోరాడి అసువులు బాసిన పోలీసుల త్యాగాలు మరువలేనివని, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, చేస్తున్నానన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు చేస్తుంటాము కానీ, సెలవు లేకుండా 24 గంటలు పని చేసే వృత్తి ఏదైనా ఉందంటే ఒక్క పోలీసు డిపార్ట్మెంట్ అని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు పోతాయి అని తెలిసినా కూడా మొక్కబోని ధైర్యంతో పనిచేస్తుంటారని వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. పరాయి దేశం నుంచి శత్రు దుర్భిద్యాలు వల్ల యుద్ధం వస్తే సైనికులు ఏ విధంగా పోరాడుతారో అంతర్గత భద్రత కోసం పోలీసులు కూడా అదే విధంగా విధులు నిర్వర్తిస్తారని కొనియాడారు. నక్సలిజం, మాఫియా వంటి వాటిని నిర్మూలించడంలో కీలక పాత్ర పోలీసులదే అన్నారు.

**జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ప్రసంగిస్తూ...**

అమరులైన పోలీసుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించుకొని విధుల్లో పునరంకితమవుదామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీఎస్. సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఇందులో మన ఆంధ్రప్రదేశ్ నుంచి 5,మంది, ప్రాణత్యాగం చేశారన్నారు. వీరి త్యాగాలు మరువలేనివని, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పండుగ సమయంలో పండుగలు చేసుకుంటుంటే మనము మాత్రం వారి రక్షణ కోసం పోరాడుతూ ఉంటామని గర్వంగా చెప్పారు. అమరులైన ప్రతి కుటుంబం తమలో ఒక భాగమని, వారికి రావలసిన ప్రతిధీ అందేలా చూస్తామన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అమరవీరులను పేరుపేరునా స్మరించుకోవడంతో పాటు వారి సేవలను గుర్తించి ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. శిబిరాలు పోలీసుల త్యాగాలు తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రాల ప్రదర్శనలు తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. త్యాగాలు స్మరించుకుంటూ ముందుకు సాగుదాం అని ఎస్పీ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. అనంతరం అమర పోలీసులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.పోలీసు అమర వీరుల కుటుంబాలలో ఏవైనా సమస్యలున్నా, తమ దృష్టికి తీసుకురావాలని , ఎస్పీ తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ,ఎస్పీ, ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిమరియు అధికారులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈకార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ గారితో పాటు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ,మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఆర్డీవో సువర్ణ , ఏవో సుజాత , శ్రీనివాసులు , డీఎస్పీలు విజయకుమార్, నరసింగప్ప, హేమంత్ కుమార్ సిఐలు సురేష్, శ్రీనివాసులు , శివాంజనేయులు , పోలీస్ కుటుంబాలు, సిబ్బంది పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## యువత కు ఆదర్శం పరిటాల శ్రీ రామ్!



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 21:** నేటి యువత కు ఆదర్శం ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ అని ధర్మవరం టీడీపీ నాయకులు శ్రీ శైలం పురుషోత్తం గౌడ్ పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం యువ నేత చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు.ధర్మవరం లో అనేకమంది లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం చేసిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వం దే నన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్న మంత్రి సుభాష్





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 21:** సురక్షిత సమాజ నిర్మాణం లో పోలీసులు పాత్ర ఎంతో ముఖ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళ వారం స్థానిక పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద అమర వీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. తొలుత ప్రజా ప్రతినిధులు పోలీసు ఉన్న తాధికారులు అమర వీరుల స్తూపం వద్ద పుష్ప చక్రాలు ఉంచి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలీసు అమరవీరు ల సంస్మరణ దినోత్సవం పోలీసు బలగాల ధైర్యం, కర్తవ్యనిష్ఠ, త్యాగాన్ని వీరోచిత పోరాటాలను స్మరించుకుంటూ దేశ భద్రతకు అంకితభావాన్ని గుర్తుచేస్తుందన్నారు.దేశ భద్రత, ప్రజా శాంతి కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందిని దేశ వ్యాప్తంగా స్మరించుకుంటారన్నారు. పోలీసు సేవలను గౌరవించే రోజుగా, సివిల్ సొసైటీ భద్రతా వ్యవస్థల మధ్య పరస్పర గౌరవాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహ ణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ సిబ్బంది యొక్క త్యాగాలను, శౌర్యాన్ని స్మరించు కుంటూ గౌరవ వందనం సమర్పించారు. వారి అపారమైన ధైర్యం దేశభక్తికి చిహ్నంగా ఈ దినోత్స వాన్ని ప్రకటించారన్నారు జిల్లా స్థాయిలో పోలీస్ బలగాలు అమరులకు నివాళులు అర్పిస్తూ ప్రత్యేక పరేడ్లు, సంస్మరణ కార్యక్ర మాలు నిర్వహించడం జరి గిందన్నారు.అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖ అండగా నిలబడి వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటా మన్నారు అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న సేవలు, కష్టాలు నిరంతరకృషి శ్లాఘ నీయమన్నారు.ఈ దినోత్స వ విశిష్టతను ప్రజలకు తెలియజేయడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు దేశ సేవ లో ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరిం చుకుని దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీ సులకు శ్రద్ధాంజలి ఘటిం చార న్నారు.1959లో లద్దాఖ్ లోని హాట్స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైన్యం చేతిలో 10 మంది భారత సాయుధ పోలీసులు వీరమరణం పొందిన నాటినుండి ఈ సంస్మరణ దినోత్సవం ప్రాముఖ్యత సంతరించుకు%శీ%దన్నారు. పోలీసు శాఖలో సేవలంది స్తున్న వారికి ప్రోత్సాహం, గౌరవం కల్పించేందుకు ఇదొక అవకాశమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలొడ్డి పోరాడిన పోలీ స్ అమరుల సేవలను జాతి ఎన్నటికీ మరువదని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు.దేశం కోసమే ఈ దేహ మని ప్రజల కోసమే మా ప్రాణమంటూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీ రులకు శ్రద్ధాంజలి ఘటిం చారు. దేశ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం శాంతి భద్రతల పరిరక్షణలో అసాంఘిక శక్తులతో ప్రతి దినం ధైర్యంగా పోరాడు తూ తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీసు సిబ్బందికి నివాళు లర్పించేందుకు అక్టోబర్ 21వ తేదీని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగు తోందన్నారు పోలీసు సేవలో అత్యున్నత త్యాగం చేసిన వీర జవాన్లను స్మరించుకునే రోజు మాత్ర మే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి వారు చూపిన సేవాభా వానికి చిహ్నమన్నారు. అమరు లత్యాగాన్ని స్మరించుకునే సూచకంగా అమరవీరుల సంస్మరణ దినంగా పాటించ డం జరుగుతోందన్నారు.

నేడు ఆరంభమైన సంస్క రణ కార్యక్రమాలు జాతీయ ఐక్యతా దినోత్సవం అనగా ఈనెల 31 తో ముగుస్తాయ న్నారు.దేశ భద్రత కోసం వారు చేసిన త్యాగాల గురించి సమాజంలో అవ గాహన కల్పించేందుకు అమర వీరుల స్మారకార్థం పోలీసు సిబ్బంది వారం రోజులపాటు కార్యక్రమా లను చేపడతారన్నారు. విధి నిర్వహణలో వీరమరణం పొందిన అమలాపురం ఎస్సై అశోక్ కుటుంబానికి కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబ సభ్యులకు జ్ఞాపికల తో పాటుగా ఆర్థిక సహాయాన్ని పోలీసు శాఖ తరపున అతిథులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ స్థానిక శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు, డీఎస్పీలు పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు.

## ఔషధ మొక్కలపై ఉపాధి కోర్సులు :

**- విసితో చర్చించిన సీఈవో చంద్రశేఖర్**






**అంకుశం ప్రతినిధి, తిరుపతి, అక్టోబర్ 21:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఔషధ మొక్కల పెంపు, హెర్బల్ చికిత్సలపై ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు రెండేళ్ల పీజీ కోర్సు, ఏడాది పీజీ డిప్లమో కోర్సుల ప్రారంభం దిశగా కసరత్తు మొదలైంది. ఈ మేరకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ యూనివర్సిటీని సందర్శించారు. నూతన ఉపకులపతి ప్రొఫెసర్ టాటా నరసింహారావును కలిసి మర్యాదపూర్వకంగా సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో విసితో పాటు ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. భూపతి నాయుడు, బోటనీ విభాగం ప్రొఫెసర్లు ప్రొ. టి. విజయ, ప్రొ. జె. కామాక్షి, ఫైనాన్స్ ఆఫీసర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను చర్చించారు. విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే కోర్సుల ప్రారంభానికి వర్సిటీ అధికారులు సానుకూలతను వ్యక్తం చేశారు. రెండేళ్ల పీజీ కోర్సు, ఏడాది పీజీ డిప్లమా కోర్సులకు అవసరమైన సిలబస్ విషయం కూలంకషంగా చర్చించారు. ఎస్వీయూ ప్రాంగణంలో ఔషధ మొక్కల నర్సరీని పెంచడానికి రూ. 6.50 లక్షల నిధులను విడుదల చేసినట్లు బోర్డు సిఈఓ ఆవుల చంద్రశేఖర్ ప్రకటించారు. హెర్బల్ గార్డెన్ ఏర్పాటుకోసం తగిన ప్రతిపాదనలను పంపితే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు వర్సిటీ అధికారులు తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## వెంకటాపురంలో ఘనంగా దీపావళి వేడుకలు

**- కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న పరిటాల సునీత**

**- మనవడు, మనవరాలితో కలిసి బాణాసంచా కాల్చిన ఎమ్మెల్యే సునీత**





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 21:** రాప్తాడు నియోజకవర్గంలోని వెంకటాపురం గ్రామంలో ఘనంగా దీపాలు వేడుకలు నిర్వహించారురాప్తాడు ఎమ్మెల్యే సునీత స్వగ్రామం వెంకటాపురంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ దంపతులతో పాటు జూనియర్ పరిటాల రవీంద్ర, అమైరా రవీంద్ర ఇతర కుటుంబ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సునీత పరిటాల రవి చిత్ర పటం వద్ద దీపాలు వెలిగించి వేడుకలు ప్రారంభించారు. అనంతరం తన మనవుడు జూనియర్ రవీంద్ర, మనవరాలు అమైరా రవీంద్రతో పాటు ఇతర చిన్నారులతో ఆమె మతాబులు, తారాజువ్వలు, చిచ్చుబుడ్డి, కాకరపువ్వొత్తులు కాల్చారు. కుటుంబ సభ్యులతో పాటు తన క్యాంప్ కార్యాలయంలో పని చేసే సిబ్బంది ఎంతో సందడిగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్షించారు. చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించి.. ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు.

## సర్ధార్ యూనిటీ మార్చ్ ను విజయవంతం చేయండి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**




**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 21 :** సర్ధార్ ఏ150 యూనిటీ మార్చ్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో భారత ప్రభ్యత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, అనంతపురం, జిల్లా పరిపాలన శాఖ, మరియు ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి. సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబోయే సర్ధార్ 150ఏ యూనిటీ మార్చ్ పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన ఉదయం ఉక్కు మనిషి సర్ధార్ వల్లబాయ్ పటేల్ జన్మదినం పురస్కరించుకుని సర్ధార్ 150ఏ యూనిటీ మార్చ్ ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్ పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందని, కావున జిల్లా యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జి జి .శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, కే.జయ మారుతి, యోగా మాస్టర్ ఎంబి.మహేష్ బాబు పాల్గొన్నారు.

## పోలీస్ అమర వీరుల సేవలు మరువలేము


**- ధర్మవరం లో పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం**





**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 21:**విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పోలీస్ అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ధర్మవరం వన్ టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిపారు. పలువురు పోలీస్ సేవలు గురించి కొనియాడారు. అనంతరం మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు.పోలీస్ అధికారులు సిబ్బంది ఈ సందర్భంగా రక్తదానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఎస్ ఐ ఎస్. వెంకట రాముడు, టూ టౌన్ సీఐ రెడ్డెప్ప మరియూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యర్రంరెడ్డి పల్లె సర్పంచ్ నాదేండ్ల రంగయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని



**కనిగిరి అక్టోబర్ 21 అంకుశం న్యూస్:** కనిగిరి మాజీ ఎఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సమీప బంధువు యర్రంరెడ్డి పల్లె సర్పంచ్ నాదేండ్ల రంగయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో దారపనేని చంద్రశేఖర్ పాల్గొని రంగయ్య కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రంగయ్య కుటుంబ సభ్యులు సోదరుడు బురగ వెంకట రామయ్య, ధర్మపత్ని శ్రీమతి నాగమ్మ, కుమారుడు దేవి ప్రసాద్, కుమార్తెలు యం లక్ష్మి దేవి,బి శ్రీ లక్ష్మీ, యం రాజేశ్వరి, కుమారులు నాదేండ్ల రమేష్,నాదేండ్ల రవికుమార్, మనవళ్లు, మనవరాళ్లు,యం మనోజ్,యం నిఖిల్, బి వెంకటేష్,బి ఉషశ్రీ,మందలాపు తిరుపతి నాయుడు,ముడియాల మురళి కృష్ణా రెడ్డి, మాగంటి సిద్ధయ్య, శివారెడ్డి, వేమూరి నవీన్,నాదేండ్ల రవితేజ,ఉండేలా సుబ్బారెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటీ వెంకట సుబ్బయ్య,కౌలూరి ఖాజా రహంతుల్లా,యరశింగ్ రాయుడు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.